
Happy Birthday
కే.పి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఎం.డి
గౌ॥ శ్రీ కట్టా ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
KP INFRAA DEVELOPERRS
MARKETING TEAM
Always Genuine n Commitment
KP
INFRAA DEVELOPERRS



## అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ: పున్నం సారయ్య

3

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 11, సెప్టెంబర్ 2025 | పేజీలు 4

### బీసీల రిజర్వేషన్‌కై.. లడాయికి

# సిద్ధమవ్వాలి



**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు) -సెప్టెంబర్ 10:

**బీసీ రిజర్వేషన్లు 42శాతం సాధన** కోసం బీసీలు రాజకీయ లడాయిలకు సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు నోటితో మద్దతు తెలుపుతూ నొసటితో వెక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందన్నారు. పార్లమెంట్‌లో చట్టం చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూనుకోవాలని, ప్రతిపక్షంలో ఉన్న ఇండియా కూటమి రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేయాలన్నారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ నాయకులు కేంద్రానికి కనీసం వినతిపత్రం కూడా మిగతా 2లో..

### లయన్స్ క్లబ్ సేవ తరుణి ఆధ్వర్యంలో ఉత్తమ

# టీచర్లకు సన్మానం

- జిల్లా , మండలాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన మహిళా టీచర్స్
- తొర్రూరు లయన్స్ క్లబ్ సేవ తరుణికి ధన్యవాదాలు తెలిపిన సన్మాన గ్రహీతలు

2







# బీసీల రిజర్వేషన్‌కై.. లడాయికి సిద్ధమవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వలేదని, వారి కుట్రను బీసీలు అర్థం చేసుకున్నార న్నారు. రాజకీయ పార్టీలన్నీ బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చి గవర్నర్,రాష్ట్రపతిల వద్దకు వెళ్లి బిల్లుకు ఆమోదం తెలి పేలా కృషి చేయాలని కోరారు. 9శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడు,60 శాతం జనాభా ఉన్న కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు.దసరా పండగ లోపు బీసీ రిజర్వేషన్ అమలు చేయకుంటే త్వరలో భువనగిరిలో లక్షల మంది బీసీల తో కలిసి బహిరంగ సభ నిర్వహించి సత్తా చాటుతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైరి రవికృష్ణ, కేయూ ప్రొఫెసర్ సంగీని మల్లేశ్వర్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదగాని సోమయ్య,జిల్లా అధ్యక్షుడు గుండ గాని వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు బసనబోయిన మురళి యాదవ్, నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, నిమ్మల వెంకన్న గౌడ్, బొమ్మన బోయిన వెంకన్న యాదవ్, లింగమూర్తి,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవ తరుణి ఆధ్వర్యంలో ఉత్తమ టీచర్లకు సన్మానం

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్10:**

తొర్రూరు లైన్స్ క్లబ్ సేవా తరుణి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన మహిళ ఉపాధ్యాయురా లులకు ఘనంగా సన్మానం జరిగింది. వివిధ సబ్జెక్టుల్లో జిల్లా,మండల అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయురాలు లకు తొర్రూరు లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ సేవ తరుణికి చెందిన సభ్యులు అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కొన్ని కొన్ని సార్లు ఇబ్బం దులకు గురి అయిన బాధ పడకుండా ఉండి, పిల్లల జ్ఞానాన్ని పెంచే వారే ఉపాద్యాయులు అని,ఇప్పుడు సన్మానం పొందిన మహిళ టీచర్స్ మునుముందు రోజులలో ఇంకా పెద్ద పెద్ద ఉత్తమ అవార్డులు పొందాలని లయన్స్ క్లబ్ వారు మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయురాలులుగా అవార్డు పొంది బుధవారం తొర్రూరు లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ సేవ తరుణి వారు సన్మానించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అవార్డు గ్రహీతలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఘనంగా సన్మానించిన సేవాతరుణి వారికి ధన్యవాదాలు తెలిపి సన్మాన గ్రహీతలు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ,మహిళ టీచర్స్,తదితరులు పాల్గొన్నారు.





# వరద సహాయ చర్యలు ముమ్మరం

- కామారెడ్డి, మెదక్‌లో వరదల దృష్ట్యా సహాయ చర్యలు వేగవంతం చేయాలి
- యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించడంలో జాప్యంపై అసంతృప్తి
- ముందస్తు చర్యల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం తగ్గింది
- రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార సమాచార శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 10:**

అల్పపీడన వ్యవస్థ కారణంగా రాబోయే రెండు రోజుల్లో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనా వేసిన దృష్ట్యా, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణం, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను కోరారు. ఇటీవల కామారెడ్డి మెదక్ జిల్లాల్లో సంభవించిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సహాయ చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణారావు, విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక కార్యదర్శి సుల్తానియా తదితర సీనియర్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ముందస్తు సంసిద్ధత వల్ల ప్రాణనష్టం మరియు ఆస్తి నష్టం తగ్గిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సహాయ పనులను వేగవంతం చేయాలని, వెంటనే పరిహారం అందేలా చూడాలని, జాప్యాలను నివారించాలని ఆయన అధికా రులను ఆదేశించారు. బాధిత కుటుంబాలు సహాయం కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా తక్షణ సహాయ చర్యలు చేపట్టాల ని సూచించారు. ట్యాంకులు, చెరువులు, రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన నొక్కి చెప్పారు. తీవ్రంగా ప్రభావిత మైన జిల్లాలకు ₹10 కోట్లు, మధ్యస్థంగా దెబ్బతిన్న జిల్లాలకు ₹5 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని ప్రకటించా రు. అలాగే జిల్లా కలెక్టర్లు విభాగాధిపతులు హైద రాబాద్ నుండి సహాయ కార్యకలాపాలను నిరంత రం సమన్వయం చేసి పర్యవే క్షించాలని మంత్రి ఆదేశించారు. యుటిలై జేషన్ సర్టిఫికెట్లు కేంద్రాని కి సమర్పించ డంలో జాప్యంపై ఆయన అసంతృప్తి ని వ్యక్తం చేసి, సెప్టెంబర్ 13 నాటికి వాటిని సమర్పించాలని అన్ని శాఖలను ఆదేశిం చారు. ఈ సమావేశానికి నీటిపారుదల, పంచాయతీ రాజ్, ఆరోగ్యం, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# చట్టం తన పని తాను చేస్తుంది

- ప్రభుత్వం సీబీఐకి కేసులను అప్పగించేందుకు చర్యలు తీసుకుంటోంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 10:**

తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులపై కఠినంగా చర్యలు తీసుకునే దిశగా ముందడుగు వేస్తోంది. ప్రభుత్వం మారిన తరువాత ఈ కేసులను సీబీఐకి అప్పగించేలా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే కాళేశ్వ రం కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కేసును కూడా సీబీఐకి అప్పగించేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై సిట్ దర్యాప్తును పరిశీలి స్తూ, సాధ్యాసాధ్యాలపై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో "స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్" పేరుతో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు నేతృత్వంలో మాజీ అడిషనల్ ఎస్పీ ప్రణీత్‌రావు టీమ్ అడ్డగోలుగా ఫోన్ ట్యాపింగ్ చేసింది. దేశ భద్రతకు భంగం కలిగించేలా ట్రాయ్‌కు తప్పుడు సమాచారం అందించడమే కాక, త్రిపుర గవర్నర్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు కేంద్ర మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఫోన్ నంబర్లను కూడా ట్యాపింగ్ చేశారు. వీరిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యక్తిగత సహాయకుడు, ఆఫీస్ బేరర్లు, అలాగే ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఫో న్లు కూడా ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వీరి మధ్య జరిగి న సంభాషణలను విన్నట్లు సిట్ ఇప్పటికే గుర్తించి, బండి సంజయ్‌తో పా టు రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి చెందిన ఆఫీస్ బేరర్ల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసింది. ఫార్ములా%-%ఈ రేస్ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ ప్రాథమి కంగా రూ.600 కోట్ల క్విడ్ ప్రో కో జరిగినట్లు నిర్ధారించింది. నాలుగు సీజన్ల కోసం ఎలాంటి సంబంధం లేని హెచ్ఎండీఏ ద్వారా మూడేళ్ల పాటు రూ.600 కోట్లు ఖర్చు చేసేలా అగ్రిమెంట్లు చేసుకుని, పలు రూపాల్లో ప్రతిఫలం పొందేలా ప్రణాళిక రచించినట్లు గుర్తించింది. అయితే ప్రభుత్వం మారిన తర్వాత వీరి వ్యూహం బెడిసికొట్టిందని, దీనికి సూత్రధారులైన మాజీ మంత్రి కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్ శిక్షార్హులని పేర్కొంది. వీరిద్దరి న్యాయ విచారణకు అనుమతి కోరుతూ విజిలెన్స్ కమిషనర్, స్పీకర్, సీఎస్‌కు సెప్టెంబర్ 9న లేఖలు పంపినట్లు వెల్లడించింది.ఈ కేసులపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలపై తాము కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. ఏసీబీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మేడారం మాస్టర్ ప్లాన్

- ఆదివాసీ సంప్రదాయం, భక్తి భావం ఆధారంగా రూపొందించబడనుంది
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 10:**



మేడారం మాస్టర్ ప్లాన్ డీపీఆర్ ఇంకా తుది రూపం దాల్చలేదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క బుధవా రం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీనిపై అనవసర రాద్ధాంతం చేయకూడదని ఆమె హెచ్చరించారు. ఆదివాసీ సంస్కృతి సమ్మ క్క-సారలమ్మ పూజారుల విశ్వాసాలు, లక్షలాది భక్తుల మనోభావాలను పరిగణన లోకి తీసుకుని మాత్రమే డీపీఆర్‌ను ఫైనల్ చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి మేడారం పర్యటన అనంతరం మాస్టర్ ప్లాన్‌పై తుది నిర్ణయం తీసుకుంటారని. సమ్మక్క%-%సారలమ్మల త్యాగాలు, ఆదివాసీల అచంచలమైన తెగువ, వారి పోరాట స్ఫూర్తి ప్రతిఫలించేలా మాస్టర్ ప్లాన్ రూపుదిద్దబడుతుందని చెప్పారు. ఈ ప్రక్రియలో సమ్మక్క%-%సారలమ్మ తల్లుల పూజారుల సూచనలు, రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటివారి ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. ఆదివాసీల సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ఎలాంటి భంగం కలగకుండా, వారి సంప్రదింపులు, మార్గదర్శకాల ఆధారంగానే మాస్టర్ ప్లాన్‌ను ఆమోదిస్తామని సీతక్క తెలిపింది. మేడారం మాస్టర్ ప్లాన్ కు రాజకీయాలు ఆపాదించడం సరి కాదని, ఇది పూర్తిగా ఆదివాసీల విశ్వాసం, సంప్రదాయం, భక్తి భావం ఆధారంగా ముందుకు సాగుతుందని, రాజకీయ లబ్ధి కోసం దానిని ఉపయోగించుకోవడం తగదని కూడా ఆమె సూచించారు.

# పిల్లల్లో దాగి ఉన్న కలలను వెలికి తీయాలి






## ఆదర్శంగా నిలిచిన ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇంచార్జి(ఏసీజీఈ) మందుల శ్రీరాములు

**మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 10**

పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యత సృజనాత్మకత సైన్స్, ఆర్ట్స్ నైపుణ్యలు వంటివి వెలికి తీయాలి అని అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇంచార్జి(ఏసీజీఈ) మందుల శ్రీరాములు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి పాఠశాలలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో - ఆర్డినేటర్ భూక్యా ప్రవంతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రియేటివిటీ క్లబ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయలకు సైన్స్ పెయింటింగ్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇంచార్జి(ఏసీజీఈ) మందుల శ్రీరాములు, క్రియేటివ్ క్లబ్ కో–ఆర్డినేటర్ మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీజీఈ మందుల శ్రీరాములు మాట్లాడుతూ పర్వతగిరి గ్రామంలో ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించి, విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైన్స్, ఆర్ట్ కార్యక్రమాలలో నైపుణ్య కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలలో ఇలాంటి సైన్స్, ఆర్ట్స్ నైపుణ్యాలు వెలికి తీయాలి. మనకు కూడా ఇలాంటి శిక్షణలు అవసరం అని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ సేవలు చేసి మంచి గుర్తింపు తెచ్చి అత్యుత్తమ స్థానంలో ఉండాలని ఏసీజీఈ అధికారి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందనలు తెలియజేసారు. మా పిల్లలలో ఉన్న కళలను మాకు చూపిస్తూ వారిలో సరికొత్త హంగులతో పిల్లలు మెరుగు పరుచుకుంటున్నారు, ఇలాంటి సృజనాత్మకతను కలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం అని, ఇలాంటి చక్కటి కార్యక్రమాలు చేస్తున్న ప్రథమ్ సంస్థ మహబూబాబాద్ జిల్లా కో–ఆర్డినేటర్ ప్రవంతి, క్రియేటివ్ క్లబ్ కో–ఆర్డినేటర్ మల్లయ్య ని ఏసీజీఈ అధికారి శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలు అభినందించారు.



# వరుసగా రెండోసారి శిల్పారెడ్డికి మహిళా మోర్చా అధ్యక్ష బాధ్యతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలుగా డాక్టర్ శిల్పారెడ్డి మరోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కు చెందిన బిజెపి నేతలు ఆమెను కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, మల్కా ప్రకాష్, దయగౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆనంద్‌గుప్తా, యువ నాయకులు బాలకృష్ణ, ఓం ప్రకాష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ

## రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య

## చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 10**




చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఆమెను అణచివేతపై ధిక్కార పతాక ఎగురవేసిన యోధురాలు చాకలి ఐలమ్మ వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, టిఆర్విఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్యలు అన్నారు.

బుధవారం తొర్రూరు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తొర్రూరు మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిదులుగా,చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్,టిఆర్విఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్యలు పాల్గొన్నారు.మండల కమిటీ ఆధ్వర్యంలో శాఖల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న అశోక్,సారయ్య మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఓఅగ్రగామి యోధురాలు,ఆమె జీవితం విప్లవ కాంతితో నిండిపోయిందని వారు అన్నారు. 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో జన్మించిన ఐలమ్మ, వ్యవసాయం చేస్తూనే దొరల పెత్తనానికి వ్యతిరేకంగా గళమెత్తారని గుర్తు చేశారు.ఈ భూమి నాది,పంట నాది,దొర ఎవడు తీసుకెళ్లడానికి..? అని దొరలకు ఎదురు తిరిగి రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత ఐలమ్మ అని వారు కొనియాడారు. ఐలమ్మ ఇల్లు పాలకుర్తిలో ఉద్యమ కార్యకలాపాలకు కేంద్రంగా మారిందన్నారు.భర్త, కుమారులు జైలు పాలైనా వెనక్కి తగ్గకుండా కుటుంబాన్ని మొత్తం ఉద్యమానికి అంకితం చేసిన మహనీయురాలు అని అన్నారు.1985 సెప్టెంబర్ 10న ఆమె మరణించినా పోరాట స్ఫూర్తి, ఆత్మస్థైర్యం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో



తొర్రూరు పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల కార్యదర్శి పొడగంటి శేఖర్,పట్టణ కార్యదర్శి చింతల రాజు,పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్,జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు,రాపోలు సుదర్శనం,మచ్చ యాకయ్య, మండల నాయకులు మడిపెద్ది కార్తీక్,ప్రవీణ్,మచ్చ దేవేందర్,ఓరుగంటి సాగర్,శ్రీను,కృష్ణ, నాగరాజు, సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు,పూర్ణ చందర్,ఉపేందర్, బందు నారాయణ, వెంకటాచారి,కొమ్మురబోయిన యాకయ్య, దొమ్మటి సోమయ్య, డోనక దర్గయ్య, జమ్మల శ్రీను, చిల్లా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీరేందర్‌గౌడ్

## శుభాకాంక్షలు తెలిపిన నాచారం నేతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నేటి ఫోకస్ న్యూస్):**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తుల్లా వీరేందర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కి చెందిన బిజెపి పార్టీ నాయకులు ఆయనను శాలువతో సన్మానించారు. అనంతరం ఆయనకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, మల్కా ప్రకాష్, దయగౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆనంద్‌గుప్తా,యువనాయకులు బాలకృష్ణ, ఓం ప్రకాష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

### జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య





**నేటి ఫోకస్ న్యూస్ (తొర్రూర్) సెప్టెంబర్ 10:** ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, లయన్స్ 320%ఖీ% జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు స్థానిక లయన్స్ భవన్ లో తొర్రూరు టీచర్స్ 6వ ఇన్స్టాలేషన్ మరియు సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల పురస్కారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మొదటి ఉపజిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు గారితో కలిసి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ వారు విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని టీచర్స్ క్లబ్ అయినందున ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా గత సంవత్సరం చింతల సురేష్ అధ్యక్షతన వివిధ పాఠశాలలో స్టడీ మెటీరియల్స్ అందించడం, పరీక్షా సామగ్రి అందించడం, మౌలిక వసతుల కల్పనలో కృషి చేయడం చాలా అభినందనీయం అన్నారు.

వీటితో పాటు పర్యావరణ పరిరక్షణ ,హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ఆరోగ్య సమాజం నిర్మించడంలో భాగంగా డయాబెటిక్ క్యాంపులు నిర్వహించడం పలు సందర్భాలలో అన్న ప్రసాదన్న వితరణ ,పేద మహిళలకు చీరల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.

నూతనంగా కార్యవర్గం చింతల సురేష్ గారి ఆర్థిక సహకారంతో చిట్యాల పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు బ్యాగులు మరియు నిరుపేద మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎద్దు వెంకన్న గారు మాట్లాడుతూ అవసరార్థులకు అనాథలకు సహాయ సహకారాలు అందించడమే లయనిజం యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే కాలంలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు సహాయం అందించడంలో కృషి చేస్తానని అన్నారు.

తొర్రూర్ లోని లయన్స్ భవన్ లో డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ రీజియన్ 6, జోన్ 2 పరిధిలో, ఈరోజు 6వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం %డ% టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఈ సంవత్సరానికి, రాబోయే సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు.

లయన్ ఎద్దు వెంకన్న గారు అధ్యక్షుడిగా, లయన్ ఇల్లందుల శ్రీనివాస్ గారు జనరల్ సెక్రటరీగాతోట రమేష్ గారు కోశాధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి పెద్ద వంగర మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్ గారు దంతాలపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి గారు హాజరై టీచర్స్ క్లబ్ తొర్రుర్ వారిచే గుర్తించబడిన 16 మంది ఉపాధ్యాయులను లయన్ పెద్దలతో కలిసి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లయన్ లీడర్స్ ప్రకాశం గారు, రమణారెడ్డి గారు, వెంకటరెడ్డి గారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు, రేగూరి వెంకన్న గారు, రీజియన్ చైర్మన్ దామెర సరేష్ గారు, చిదిరాల నవీన్ గారు, డాక్టర్ నాగవాణి గారు , వివిధ క్లబ్బుల అధ్యక్షులు సూరం రామ నరసయ్య, తుమ్మూరు శ్రీదేవి, తల్లాడ హిరదర్, టీచర్స్ క్లబ్ చార్జర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డి గారు,కొలుపుల వీరన్న గారు ,వెలిదే సురేష్ గారు పూర్వ అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య గారు,కొలువుల శ్రీనివాస్ గారు,కిషన్ నాయక్ గారు,బాతుక బుచ్చిరామయ్య గారు,గుర్రం వెంకన్న గారు తదితరులు హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# క్షమించరాని తప్పు చేశారు: బీఆర్ఎస్ పై రేణుకా చౌదరి ఫైర్

**ఉప రాష్ట్రపతి ఎన్నికల ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్ ఎంపీలు**

**బీఆర్ఎస్ తీరుపై కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి తీవ్ర విమర్శలు**

**కాళేశ్వరం సీబీఐ విచారణ భయంతోనే ఓటింగ్ లో పాల్గొనలేదని ఆరోపణ**



ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్‌కు దూరంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరుగుతున్నందునే, ఆ భయంతో బీఆర్ఎస్ ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనలేదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. వారి చర్య ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, ఇది క్షమించరాని తప్పిదమని ఆమె అన్నారు.

ఇటీవల జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియపై ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ ఓటింగ్‌కు గైర్హాజరు కావడం ద్వారా భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిందని రేణుకా చౌదరి మండిపడ్డారు. రాజకీయాల్లో గెలుపోటములు అనేవి కేవలం నంబర్లకు సంబంధించిన విషయమేనని, కానీ రాజ్యాంగబద్ధమైన ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండటం మాత్రం చాలా పెద్ద తప్పిదమని ఆమె పేర్కొన్నారు.

భారత ఉప రాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై గెలుపొందారు. ఈ ఎన్నికల్లో మొత్తం 13 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. వారిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు, బీజేడీకి చెందిన ఏడుగురు, అకాలీదళ్ నుంచి ఒకరు, ఒక ఇండిపెండెంట్ సభ్యుడు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ తీరుపై రేణుకా చౌదరి ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# వాహనాలు తనిఖీ చేసిన ట్రాన్స్‌పోర్ట్ పోలీసులు

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 10**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్‌పోర్ట్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వాహనాల తనిఖీలలో భాగంగా పట్టణ కేంద్రంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి జయపాల్ రెడ్డి పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టి పలు వాహనాల పత్రాలు, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు,డ్రైవింగ్ లైసెన్సులు తదితరాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేసి,కొన్ని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రవాణా నిబంధనలు పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవిశంకర్, కోటిరెడ్డి సాయిరెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కానిస్టేబుల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత సరుకులపై కొత్త ఎమ్మార్పీ.. ఇక ధరలు తగ్గాల్సిందే!

**జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకే**

**పాత స్టాక్‌పై కొత్త ధరల స్టిక్కర్లకు అనుమతి**

**డిసెంబర్ 31 వరకు ధరల సవరణకు అవకాశం**

**పాత ఎమ్మార్పీ కూడా కనిపించాలన్న నిబంధన**

**భారీగా తగ్గిన కార్లు, బైక్‌ల ధరలు**

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల తగ్గింపు ఫలాలను సామాన్యులకు కచ్చితంగా చేరవేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మార్కెట్లో ఉన్న పాత సరుకులపై (స్టాక్) జీఎస్టీ తగ్గింపునకు అనుగుణంగా కొత్త ధరల స్టిక్కర్లను అతికించేందుకు కంపెనీలకు అనుమతి ఇస్తూ మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో వినియోగదారులు తగ్గిన ధరల ప్రయోజనాన్ని తక్షణమే పొందేందుకు మార్గం సుగమమైంది.

సాధారణంగా ఒకసారి మార్కెట్లోకి విడుదలైన వస్తువులపై ముద్రించిన గరిష్ఠ చిల్లర ధరను (ఎమ్మార్పీ) మార్చడానికి వీలుండదు. అయితే, ఈ నెల 22 నుంచి జీఎస్టీ తగ్గింపు అమల్లోకి రానున్న నేపథ్యంలో, అప్పటికే దుకాణాల్లో ఉన్న పాత స్టాక్‌కు కూడా ఈ ప్రయోజనం వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీలు తమ పాత స్టాక్‌పై తగ్గిన పన్నుకు అనుగుణంగా కొత్త ధరలతో స్టిక్కర్లు అతికించుకోవచ్చు. అయితే, ఈ స్టిక్కర్ల కింద పాత ఎమ్మార్పీ కూడా స్పష్టంగా కనిపించాలని, కేవలం పన్నుల మార్పు మేరకే ధరల సవరణ ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ వెసులుబాటు ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు లేదా పాత స్టాక్ అమ్ముడుపోయే వరకు మాత్రమే ఉంటుందని తెలిపింది. జీఎస్టీ తగ్గింపు అమలులో పారదర్శకతను పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.